ఆంధ్రజ్యోతి జూలై 25, 2007

## కొత్త అనుభూతి

# 'రేపటి స్వర్గం'

రెడ్ హిల్స్: తెలుగు నాటకరంగాన్ని కొత్త మలుపు తిప్పిన 'రేపటి స్వర్గం' సరి కొత్త శైలితో మెప్పించింది. రవీంద్రభారతిలో జరుగుతున్న జాతీయ నాటకోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి 'రసరంజని' వారి ప్రతిష్టాత్మక ప్రదర్శన 'రేపటి స్వర్గం' తొట్టతొలి ప్రదర్శనను నిర్వహించారు. జాన్ పెర్కిన్స్, గిరదో వంటి పాశ్చాత్య నాటక రచయితల స్ఫూర్తితో 'కాల్పనిక ఆదర్శవాదం'ను గమ్మత్తయిన వ్యంగంతో రంగరించి నాటకాన్ని రూపొందించారు. చక్కని జానపద బాణీలు, కూచిపూడి నృత్య సంప్రదాయంలోని దరువులు, రామదాసు కీర్తనలు వంటి వాటితో నాటకాన్ని పండించారు. మాటలతో పాటు పాటల్ని కలిపి రంగస్థల ప్రదర్శనల్ని రూపొందించే ఇతర భాషల నాటకాలకు ధీటుగా 'రేపటి స్వర్గం' కొత్త అనుభూతిని అందించింది. రచయిత, అధ్యాపకుడు ప్రొఫెసర్ మొదలి నాగభూషణ శర్మ 73వ పుట్టిన రోజుకూడా ఈ రోజే కలిసి రావటంతో కళాకారులు, అభిమానులు పండుగలా నిర్వహించారు. పిచ్చి లేని 'పిచ్చిమారాజు' పాత్రతో ఈ నాటకాన్ని తిలకించి అభినందించారు.

రేపటి స్వర్గంలో ఓ దృశ్యం



నేడు కన్నడ నాటకం: నేడు మదువె హెన్ను' అనే కన్నడ నాటకాన్ని ప్రదర్శించనున్నారు. బౌద్ధ మత జాతక కథల్లోంచి ఎంచుకున్న ఇతివృత్తాన్ని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రాంతీయ సంచాలకుడు సురేష్ అనగళ్ళ నాటకంగా మలిచారు.